క్లుప్తంగా

అప్రమత్తతతో మెలగాలి



సదస్సులో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజేశ్వరి

ఏలూరు (టూటౌన్) : సమాజంలో అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, మహిళలు, బాలికలు అప్రమత్తతతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి సూచించారు. సోమవారం స్థానిక గాంధీ మైదానంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలు, బాలికల చట్టాలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. అత్యాచార బాధితులకు ఫోక్సో చట్టం ద్వారా రక్షణ కల్పిస్తారని, బాధితులుంటే నష్టపరిహారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. వృద్ధులకు కొడుకులతో పాటు కుమార్తెలు కూడా పోషణ బాధ్యతను స్వీకరించాల్సి ఉందని చెప్పారు. ఫిబ్రవరి 11న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ బి.ఇమ్మానియేలు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు రూరల్: ఏలూరు మండలంలో 18 వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎంపీడీఓ వి.ప్రణవి ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి ఐదో తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 6న దరఖాస్తుల పరిశీలన, 7న మౌఖిక పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 9న ఎంపికైన వారి పేర్లు విడుదల చేస్తామని, వీరికి 11న శిక్షణ ఇస్తామని, 13 నుంచి విధులు నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు.

సమర యాత్రకు మద్దతు పలకాలి

ఏలూరు (టూటౌన్): రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం విద్యార్థి, యువజన సంఘాలు, ప్రత్యేక హోదా సాధన సమితి చేపట్టిన సమర యాత్ర మంగళవారం ఏలూరు రానుంది. యాత్రకు ప్రజలంతా మద్దతు పలకాలని వామపక్ష పార్టీలు కోరాయి. ఈ మేరకు స్థానిక పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో సోమవారం సీపీఎం నగర కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షతన వామపక్షాల సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ వద్ద నిర్వహించే సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు కోరారు. నాయకులు బి.సోమయ్య, బండి వెంకటేశ్వరరావు, యు.హేమశంకర్, బద్దా వెంకట్రావు పాల్గొన్నారు.

యువతకు భారీగా ఉద్యోగాలిచ్చిన సీఎం జగన్

ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి యువతకు 1.34 లక్షల ఉద్యోగావకాశాలను కల్పించి చరిత్ర సృష్టించారని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలో 74వ రోజు వన్‌టౌన్ ప్రాంతంలోని 11వ డివిజన్ 48వ సచివాలయ పరిధిలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దక్షిణపువీధిలో ప్రతి ఇంటికీ పాదయాత్రగా వెళ్లి ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ కోయ జయగంగ, వైఎస్సార్ సీపీ నాయకులు సత్తిబాబు ఆధ్వర్యంలో నానికి అపూర్వ స్వాగతం పలికారు. ఆర్యవైశ్య, కాపు సామాజిక వర్గాల ప్రముఖులు నానిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని, టీడీపీ హయాంలో ఎన్ని ఉద్యోగాలు యువతకు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో నిరుద్యోగ భృతి, ఉద్యోగాలంటూ యువతను మోసం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల్లో లక్షలాది మంది యువతకు శాశ్వత ఉద్యోగాలు కల్పించారని, మరోసారి 14 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్టు చెప్పారు. ఆర్టీసీలో 54 వేల ఉద్యోగాలను రెగ్యులర్ చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని అన్నారు. కుటిల రాజకీయాలు చేస్తోన్న టీడీపీ, ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వివరించారు. కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, మాజీ చైర్మన్ మంచెం మైబాబు, కురెళ్ల రాంప్రసాద్, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బత్తిన మస్తాన్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ కోరాడ బాబు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్, కార్పొరేటర్లు నున్న స్వాతిశ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, తుమరాడ స్రవంతి, డింపుల్‌జాబ్, దేవరకొండ శ్రీనివాస్, కలవకొల్లు సాంబ, కర్రి శ్రీను, యర్రంశెట్టి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



11వ డివిజన్‌లో మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నాని

హోదా సాధనకు పోరాడాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ప్రత్యేక హోదా సాధన కోసం యువత, విద్యార్థులే పోరాటాలు చేయాలని హోదా సాధన సమితి నాయకులు పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదాసాధన సమితి విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సుయాత్ర సోమవారం రాత్రి ఏలూరు నగరానికి చేరింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పిన కేంద్ర ప్రభుత్వం మాటతప్పి విద్యార్థులను, యువతను, ప్రజలను మోసం చేసిందన్నారు. తిరుపతి శ్రీవారి సాక్షిగా ప్రధాన మంత్రి ఇచ్చిన మాట తప్పారని వాపోయారు. ఎనిమిదేళ్లుగా రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని, విభజన హామీలు అమలు చేస్తే రాష్ట్రంలో కేంద్ర విద్యా సంస్థలు, పరిశ్రమలు వచ్చేవని, విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిగేవని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు లెనిన్ బాబు మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధిస్తే విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.

పేదలకు అండగా ఉండాలి



స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డీఆర్‌డీఏ పీడీని సత్కరించిన నాయకులు

ఏలూరు (టూటౌన్): పేదలకు అండగా నిలవాలని ఏలూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు అన్నారు. ఇటీవల గణతంత్ర వేడుకల్లో అవార్డులు అందుకున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తోటి వారికి సాయపడే విధంగా స్వచ్ఛంద సంస్థలు పనిచేయడం అభినందనీయమన్నారు. ముఖ్యఅతిథులు డీఆర్‌డీఏ పీడీ ఆర్ విజయరాజు, మెప్మా పీడీ బి.ఇమ్మానియేలు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సేవకులకు అవార్డులు రావడం అభినందనీయమన్నారు. అవార్డు గ్రహీతలు డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, జేఅండ్‌జే అరుణోదయ మానసిక విభిన్న ప్రతిభావంతుల విద్యాలయం వ్యవస్థాపకులు కలతోట హెన్రీ డొమినిక్, నవ సమాజ్ సొసైటీ వ్యవస్థాపకుడు నేతల రమేష్ బాబు, ఆంటోనీ సంస్థ నిర్వాహకులు తోట ఎడ్వర్డ్, ఉప్పే రాజారావులను ప్రత్యేకంగా సత్కరించారు. మేతర అజయ్‌బాబు, తోట దావీదు, అబ్రహాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి చాగంటి సంజీవ్ కుమార్, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు నివారణకు కృషి చేద్దాం

ఏలూరు టౌన్: కుష్టు బాధితులకు అండగా నిలుస్తూ, వ్యాధి నివారణకు కృషి చేయాలని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.నాగేశ్వరరావు అన్నారు. కుష్టు నివారణపై సోమవారం స్థానిక వైఎస్సార్ కాలనీలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుష్టుపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన బ్రోచర్లు, కరపత్రాలను డీఎంహెచ్ఓ విడుదల చేశారు. జాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ కలలను సాకారం చేస్తూ గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు, కనురెప్పలు, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోవటం కుష్టు లక్షణాలని, వీటికి ప్రభుత్వ హాస్పిటల్‌లో పరీక్షలు చేయించుకుని, మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని వివరించారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ కంట్రోల్ అధికారి జి.రత్నకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు నిడికొండ నరేంద్ర, చాటపర్రు పీహెచ్‌సీ వైద్యాధికారి దావీదు, వైద్య అధికారులు కె.సత్యానందం, ఆర్.వెంకటరాజు, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎస్ఎంలు, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



వైఎస్సార్ కాలనీలో కుష్టుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కుష్టు నివారణపై అవగాహన

ఏలూరు రూరల్: కుష్టు నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏలూరు నగరపాలక సంస్థ 15వ డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ల రాము కోరారు. స్థానిక డివిజన్‌లో కుష్టు నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్పొరేటర్ రాము మాట్లాడుతూ కుష్టును దేశం నుంచి తరిమివేయడానికి అన్ని వర్గాల ప్రజల సహకారంతో కృషి చేయాలన్నారు. వ్యాధికారకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యురాలు భార్గవి మాట్లాడతూ కృష్ణ నివారణ కోసం ప్రభుత్వం ఉచిత వైద్యంతో పాటు మందులు అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మావతి, పూర్ణవతి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కార్పొరేటర్ తంగెళ్ల రాము, వైద్య సిబ్బంది

కాలనీల్లో నిరంతర విద్యుత్‌కు చర్యలు

ఏలూరు టౌన్ : జగనన్న ఇళ్ల కాలనీల్లో విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నియోజకవర్గానికి పోణంగి, చొదిమెళ్ల, కొమడవోలు ప్రాంతాల్లో మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మాణానికి అనుమతులు మంజూరు కావటంతో డీఈ టి.శశిధర్, ఏడీఈ పి.ఓంకార్, ఏఈ ఎల్‌వీ శ్రీనివాసరావు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పోణంగిలో 7035 ఇళ్లకు, కొమడవోలులో 9984 ఇళ్లకు, చొదిమెళ్లలో 7017 ఇళ్లకు విద్యుత్ సౌకర్యం అందించే అవకాశం ఏర్పడుతుందని వారు తెలిపారు. జగనన్న కాలనీల్లో అన్ని సౌకర్యాల కల్పనకూ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మార్చి నెలాఖరు నాటికి విద్యుత్ సబ్‌స్టేషన్లు పూర్తి చేసి సరఫరా అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గడువులోగా పనులు పూర్తి చేసి విద్యుత్ సర్వీసులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ఎమ్మెల్యే నానికి పుష్పగుచ్ఛం అందిస్తున్న డీఈ శశిధర్, ఏడీఈ ఓంకార్

● కమ్మేస్తున్న పొగ మంచు



ఏలూరు నగర వాసులను చలి వణికిస్తోంది. సాయంత్రం ఐదు గంటలు దాటిన తరువాత చల్లని గాలివీస్తూ మంచు కురుస్తుంది. రాత్రివేళల్లో పొగమంచు రోడ్డును కమ్మేస్తోంది. ఏలూరు నగరంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో మంచు కురుస్తున్న దృశ్యమిది.

- సాక్షి ఫొటోగ్రాఫర్/ఏలూరు

పంటలకు అవసరమైన మందులను వాడాలి

పెదపాడు: రైతులు ఆరుతడి పంటలైన పెసర, మినుము పంటలకు అవసరమైన మేరకు పురుగు మందుల పిచికారి చేయాలని పెదపాడు మండల వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్‌కుమార్ తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడులో అపరాల పంటలను పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని ఏమందు అవసరమో తెలుసుకుని వాటిని మాత్రమే పిచికారి చేయాలని సూచించారు. అధికంగా పురుగుమందులు వినియోగం ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో అప్పనవీడు గ్రామ ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

ఏపూరులో పౌర హక్కుల దినోత్సవం

పెదపాడు: ప్రభుత్వం ప్రతి నెల 30 వ తేదీన పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పెదపాడు తహసీల్దార్ జీ విజయకుమార్‌రాజు తెలిపారు. మండలంలోని ఏపూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరులంతా సమానమేనన్నారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఆర్ఐ రవికుమార్ పాల్గొన్నారు.

కోడి పుంజుల చోరీ

ద్వారకాతిరుమల: గుర్తు తెలియని వ్యక్తులు కోడి పుంజులను చోరీ చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. మండలంలోని ఐఎస్.రాఘవాపురం పంచాయతీ రామానుజాపురంలో మట్టపర్తి సత్యన్నారాయణ ఇంటి వద్ద గాబుల్లో ఉంచిన రెండు కోడి పుంజులను గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 13న చోరీ చేశారు. దీనిపై బాధితుడు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	22	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	14	చిక్కుడు కాయలు	50
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	80
వంకాయలు (తెలుపు)	28	ములక్కాడలు	12-15
బెండకాయలు	54	కంద	40
పచ్చిమిర్చి	24	బీట్‌రూట్	34
కాకర కాయలు	30-34	కీరా దోస	46
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	50
బీరకాయలు (పందిరి)	50	అల్లం	68
క్యాబేజీ	16	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	34	పాలకూర	10
దొండకాయలు	30	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	08
గోరుచిక్కుడు	44	పుదీనా	05
దోసకాయలు	34	బఠాణి	60
ఆనబకాయ (1)	20	క్యాప్సికమ్	60
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	37
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	38
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	39
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	25
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	26
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	25
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	23
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	27
ఏలూరు - బీహెచ్ఈఎల్	22.15	34820	29
ఏలూరు -బీహెచ్ఈఎల్	09.00	4794	31
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	29
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	29
ఏలూరు - తిరుపతి	16.00	4830	29

కొల్లేరు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరాజు

ఏలూరు రూరల్: కొల్లేరు గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఎంపీపీ పెనుమత్స శ్రీనివాసరాజు అన్నారు. ఏలూరు మండలం ప్రత్తికోళ్ల లంక గ్రామంలో సోమవారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తేరా ఆనంద్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో ప్రభుత్వం రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. సమావేశంలో నాయకులు మండల కొండలరావు, ముంగర సంజీవ్ కమార్, పల్లెం ప్రసాద్, సర్పంచ్ ఘంటసాల మహాలక్ష్మీరాజు, వైస్ ఎంపీపీ బలే సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

పెదవేగి : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సామాజిక ప్రవర్తన మార్పు సమాచార (ఎస్‌బీసీసీ) విభాగం జిల్లా కోఆర్డినేటర్ టి.యస్.స్నేహన్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన పెదవేగి సచివాలయాన్ని ఆయన పరిశీలించారు. గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రక్తహీనత-బాల్య వివాహాలు నిర్మూలన అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహన్ మాట్లాడుతూ చిన్నతనంలో వివాహాలు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం పాడవుతుందని తెలిపారు. 2006 బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం గుట్టు చప్పుడు కాకుండా బాలలకు పెళ్లి చేస్తే రెండేళ్ల జైలు శిక్ష రూ. లక్ష రూపాయల జరిమానా విధిహిస్తారని హెచ్చరించారు. రక్త హీనత లేకుండా ఉండాలంటే పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద, అంగన్ వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ సక్రమంగా అమలయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రధానోపాధ్యాయుడు, సచివాలయ వేల్ఫేర్ కార్యదర్శి నజీర్, మహిళా పోలీసు ఎం.జ్యోతి, ఏఎన్ఎం లు మౌనిక, పుష్పలత ఆశా వర్కర్లు పాఠశాల ఉపాధ్యాయులు, వలంటీర్లు పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి

ఏలూరు(మెట్రో): జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతిని జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. అక్కడున్న మహాత్మాగాంధీ విగ్రహానికి జెడ్పీ సీఈఓ కేవీఎస్ఆర్ రవికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి శాంతియుత పోరాటం

ఏలూరు (టూటౌన్): గాంధీజీ అడుగు జాడల్లో పయనిస్తూ.. సమస్యల పరిష్కారానికి శాంతియుత పోరాటం చేయాలని ఏలూరు నగరపాలక సంస్థ డీఈఈ పిలగల కొండలరావు పేర్కొన్నారు. స్థానిక కోటదిబ్బ సర్వీసు రిజర్వాయర్ ఒకటి వద్ద ఏఐటీయూసీ అనుబంధ ది.జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మహాత్మాగాంధీజీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.అప్పలరాజు, పి.కొండలరావులు నూలుపోగు దండలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎస్ఎంవీ సుబ్బారావు, ఎస్ గౌరీ శంకర్, ఎ.గంగాధరరావు, టి.రామారావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీ సీఈఓ కేవీఎస్ఆర్ రవికుమార్

ఉత్తమ అధికారి కృష్ణకు సన్మానం



ఉత్తమ అధికారి కృష్ణను సన్మానిస్తున్న ఖజానా ఉద్యోగులు

ఏలూరు (మెట్రో): జిల్లా ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ నుంచి అవార్డు పొందిన ఏలూరు జిల్లా ఖజానా, లెక్కల శాఖ అధికారి టి.కృష్ణను జిల్లా ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఖజానా ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడానికి ఉద్యోగుల కృషి కూడా ఎంతో ఉందన్నారు. అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ ప్రేమావతి, సీనియర్ ఉపఖజానాధికారులు పోలుకొండ సాంబశివరావు, గడ్డం విజయ గణేష్ బాబులు టి.కృష్ణ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కృష్ణను ఘనంగా సన్మానించారు. ఖజానా ఉద్యోగుల జిల్లా కార్యదర్శి కప్పల సత్యనారాయణ, జిల్లా కోశాధికారి నెరుసు గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.